# TELUGU (007)_SQP_X_2023-24

## Class: X – 2023-2024

**Time:3Hrs** **Max.Marks:80**

**A) Reading Section:** **10 Marks**

Unseen prose passage (Aparichita Gadyamsam)

**B) Writing Section:** **13 Marks**

1. Report Writing (Lekha Rachana) - 5 Marks
2. Essay Writing (Vyasarachana) - 8 Marks

**C) Grammar Section:** **20 Marks**

1. Telugu Sandhulu – 4 × 1 = 4 M
   Rugaagama, Pumpvadesa, Trika, Padvadi, Gasadadavaadesa, Dvirukta takaaradesa, Tugagaama
2. Chandassu – 4 × 1 = 4 M
   Utpalamala, Champakamala, Mattebham, Shardulam
3. Samaasaalu – 2 × 1 = 2 M
   Dwandva, Dvigu, Bahuvreehi & Rupaka Samaasaalu
4. Alankaralu – 2 × 1 = 2 M
   Upama, Atisayokti, Arthantaranyasa, Kramalankaralu
5. Jaatiyalu – 4 × 1 = 4 M
6. Saametalu – 2 × 1 = 2 M
7. Paryaya Padaalu – 2 × 1 = 2 M

**Prescribed Text Book:** Telugu Divvelu – 2, Published by Government of AndhraPradesh (2014 – New Edition) New Impressions – 2015 – 16.

**D) Literature Section: Text** **37 Marks**

**Prose -**

1. Jaanapaduni Jaabu
2. Dhanyudu
3. Maa Prayatnam
4. Gorantha Deepalu

**Poetry -**

1. Matrubhavan
2. Sataka Madhurima
3. Samudralanghanam
4. Manikya Veena
5. Bhiksha

**Non-Detail Text:** Ramayanam . . Bala Kaandam, Ayoodhya Kaandam, Aranya Kaandam, Kishkindha kaandam, Sundara Kaandam, Yuddhakandam.

www.Padasalai.Net

**Internal assessment**

| | |
|---|---|
| 1. Periodic Test | 5 marks |
| 2. Multiple Assessments | 5 marks |
| 3. Notebooks | 5 marks |
| 4. Student Enrichment Activities | 5 marks |

**Total:** 20 marks

## విభాగము-'ఎ' (Section-A)

**I. క్రింది గద్యాంశాలను చదివి,ఒక దానికి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి. 5×2=10**

**త్వష్ట అనే బ్రాహ్మణ బాలునికి ఎనిమిదవ సంవత్సరంలో ఉపనయనం చేసి గురువువద్దకు పంపారు.** ఆ బ్రహ్మచారి చక్కగా గురుసేవ చేస్తున్నాడు.ఒకసారి ఆ గురువు యొక్క కుటీరం శిథిలమై వర్షపు నీరు లోనికి చేరింది. గురువు త్వష్టను పిలిచి 'నాయనా,ఈ కుటీరం ప్రతిసారి వర్షానికిపాడవుతున్నది. ఇలా గాలి,వాన,అగ్నులవలన నశించకుండా అన్ని వసతులూ కలిగి ఉండే కుటీరం నాకు కావాలి' అని చెప్పాడు.అప్పుడు గురు పత్ని 'నాయనా,ఎవరూ నేయనిదీ,కుట్టనిదీ,రంగురంగులదీ,సరిపోయేదీ అయిన రవిక నాకు తెచ్చిపెట్టాలి'అన్నది.అని చెప్పాడు.అప్పుడే చిన్న పాపయైన గురు పుత్రిక కూడా వచ్చి అన్నా! నా చెవులకు కుండలాలు,ఆడుకునేందుకు ఒంటిస్తంభం కల్గి,దంతంతో చేయబడినదై పగలని బోమ్మరిల్లు కావాలి.అది చక్రాలు కలిగి,అన్ని వసతులతో,నెట్టుకు వెళ్ళడానికి వీలైన చక్రాలు కలిగి,ముడిచి వేయడానికి వీలుగా,అందులో పీట,కుర్చీలు కలిగి ఉండాలి.నాకు ఆడుకోవడానికి వంటనేర్పే మంచి మట్టి వంటపాత్రలు కావాలి.వాటిలోని వంట ఎంతసేపైనా చల్లారకూడదు. ఇతర పరాకరాలు కావాలి' అనిచెప్పింది.త్వష్ట అంగీకకించి అడవికి వెళ్తూ అవి ఎలా సంపాదించాలో తెలియక ఆలోచించి,దిక్కుతోచని స్థితిలో గురువును ధ్యానించాడు.అప్పుడు ఒక అవధూత కనిపించి త్వష్ట ఆధించవలసిన కార్యాలను గురించి తెలిపాడు.అవధూత అతనిని ఆశీర్వదించి"నాయనా! అభీష్టప్రదుడైన విశ్వేశ్వరుడు కాశీలో ఉండగా దుర్లభమేమున్నది?నీవు కాశీ వెళ్ళి విశ్వనాథుని పూజించు" అని చెప్పగా త్వష్ట"స్వామి!కాశీ క్షేత్రం ఎక్కడ ఉన్నది?"అని అడిగాడు.అప్పుడు ఆ అవధూత"కాశీకి నిన్ను నేను స్వయంగాతీసుకు పోతాను. నీవలన నాకుకూడా విశ్వనాథుని దర్శనమవుతుంది" అని చెప్పి తన లీలతో అతనిని మనోవేగంతో కాశీకి తీసుకువెళ్ళి,కాశీయాత్రా విధానం గురించి ఇలా చెప్పాడు.

"విశ్వేశ్వరుని దర్శనం,అంతర్ గృహయాత్ర,దక్షిణోత్తర మానవయాత్ర,పంచక్రశయాత్ర స్నానము, దానము,అర్చన,శ్రాద్ధము,అన్నపూర్ణ విశ్వేశ్వర బిందుమాధవ దుండి వినాయక దండపాణి -కాలభైరవ

గుహ-గుహకాశి-మణికర్ణిక- మొదలైనవి దర్శించి,పూజచేసి,నీ పేరు మీదుగా ఒక లింగప్రతిష్ట చేసుకో.ఇలా చేస్తే నీగురుభక్తి దృఢమై ఈశ్వరసాక్షాత్కారమవుతుంది.కనుక నీవు నిస్సందేహంగా నీ మనస్సులో గురుచరణాలను స్థిరముగా నిలుపుకో" అని చెప్పి అదృశ్యమయ్యారు.త్వష్ట ఆ మహాత్ముడు నా గురుకృపవలన సాక్షాత్కరించిన విశ్వేశ్వరుడే అని తలచి యథావిధిగా కాశీయాత్ర,లింగ ప్రతిష్ట చేశాడు. అతడు ధ్యానించగానే విశ్వనాథ లింగములో శంకరుడు దర్శనమిచ్చి వరం కోరుకోమన్నాడు.త్వష్ట తనగురువు గురుపత్ని పిల్లలు అడిగినవి విన్నవించగా,శంకరుడు వరమిచ్చి,'నాయనా,నీ గురుభక్తికి మెచ్చాను.నీవు విశ్వకర్మ అనే సృష్టికర్తవు అవుతావని ఆశీర్వదించి అదృశ్యుడయ్యాడు.వివేకంతో కూడిన గురుభక్తియే గురువు కోరిన కుటీరం.చిత్రవిచిత్రము నాచు రూపాత్మకము అయిన విశ్వమే జగన్మాత స్వరూపమన్న దృఢభావనయే గురుపత్నికోరిన రవికె,నియమాలతో నిగ్రహించబడిన మనస్సే గురుపుత్రుడు కోరిన పాదరక్షలు.బాహ్యాభ్యంతరాలలో వారి శుద్ధమొనర్చబడిన అవయవ ధాతుమయమైన మానవ దేహమే గురుపుత్రిక కోరిన బొమ్మరిల్లు,సద్గురుసేవ వలన లభించే ఈశ్వరానుగ్రహం వలన మాత్రమే కలిగే వీటన్నింటినీ త్వష్ట సృష్టించి గురవుకు సమర్పించి,ఆయన అనుగ్రహానికి పాత్రుడయ్యాడు.

**(i) స్వామీ! కాశీక్షేత్రం ఎక్కడ ఉంది అని ఎవరిని అడిగాడు?**

అ) గురుపత్ని ఆ) త్వష్ట ఇ) అవధూత ఈ) గురువు

**(ii) "చిత్రవిచిత్రము నాచు రూపాత్మకము అయిన విశ్వమే జగన్మాత స్వరూపమన్న దృఢభావన" అనేది ఎవరి కోరికతో సమానం?**

అ) గురుపుత్రుని కోరిక ఆ) గురువుపుత్రిక కోరిక

ఇ) గురుపత్ని కోరిక ఈ) గురువు కోరిక

**(iii) దేనితో చేయబడిన బొమ్మరిల్లు కావాలని గురుపుత్రిక కోరింది?**

అ) చెక్క ఆ) చర్మం ఇ) దంతం ఈ) గడ్డి

**(iv) కాశీయాత్రా విధానం గురించి త్వష్టకు చెప్పినది ఎవరు?**

అ) అవధూత ఆ) గురవు ఇ) గురుపత్ని ఈ) విశ్వకర్మ

**(v) పై పేరాలో పేర్కొన్న క్షేత్రమేది?**

అ) శ్రీశైలక్షేత్రం ఆ) కాశీ క్షేత్రం ఇ) కేదార్నాథ్ క్షేత్రం ఈ) తిరుమలక్షేత్రం

లేదా **(OR)**

మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంజనీరు. ఆయన 1861వ సంవత్సరం సెప్టెంబరు 15న జన్మించారు.ఆయన తండ్రి శ్రీనివాస శాస్త్రి, తల్లి వెంకటమ్మ.చిన్నతనంనుండేవిశ్వేశ్వరయ్య మంచి విద్యార్థిగా పేరుపొందాడు.గురువుల ప్రేమాభిమానాలను పొందాడు.ఉన్నత విద్యను బెంగుళూరులో అభ్యసించారు.పూనాలో ఇంజనీరు విద్యను అభ్యసించి ప్రప్రథముడుగా నెగ్గాడు.విశ్వేశ్వరయ్య మైసూరు ప్రభుత్వంలో దివానుగాకొన్నాళ్ళు పని చేశారు. వర్ణ వ్యవస్థ రద్దుకు కృషి చేశారు.పలు పరిశ్రమలు రావడానికి పాటుపడ్డారు. నిర్బంధ విద్యను ప్రవేశపెట్టారు.సాంకేతిక విద్యను ప్రోత్సహించారు.ఇంజనీరుగాపలు ప్రాంతాలలో బాధ్యతను

నిర్వహించారు.విశాఖపట్నం హార్బరుకు వెళ్ళే ఓడలకు అంతరాయం తొలగించడంలో ఆయన కృషి అనన్య సామాన్యం.ఆనకట్టలమీద ఆటోమేటిక్ గేట్లను తయారు చేశాడు. వీటి వలన నదులలోకావలసిన ంత నీరు ఉంచి మిగులు నీరు బయటకు పంపించ వచ్చు. సింధూరాష్ట్రంలో సుక్కూరులో మంచి నీరు సరఫరా విషయంలో విశ్వేశ్వరయ్య తన ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించారు.సింధు నది నీళ్ళు వడ కట్టడానికి నూతన విధానం రూపొందించారు.అతని మేధా సంపత్తికి మెచ్చి ఎన్నో బిరుదులు ఆయనను వరించాయి.1915లో సర్ అనే బిరుదు వచ్చింది.భారతదేశంలో అత్యున్నత బిరుదు అయిన భారత రత్న కూడా 1955లో ఆయనను వరించింది. ఎన్నో విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు కూడా ఇచ్చాయి.ఆయన శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం ఆయన ఫోటోను తపాళాబిళ్ళగా విడుదల చేసింది.అయితే వీటన్నిటినీ మించి ఆయన చేసిన నిర్మాణాల వలన ఇప్పటికీ ఆయన జనుల హృదయాల్లో సజీవంగా ఉన్నారు.ఇదే ఘనమైన గుర్తింపు. పట్టుదల,దీక్ష,క్రమశిక్షణ,ఆత్మనిగ్రహం,నిజాయితీ,శీల సంపన్నత విశాల జాతీయ దృక్పథం ఇవన్నీ విశ్వేశ్వరయ్య సహజ గుణాలుగా వర్థిల్లాయి.

**ప్రశ్నలు:**

**i) విశ్వేశ్వరయ్య ఏ హార్బరుకు వెళ్ళే అంతరాయాన్ని తొలగించారు?**
అ) విశాఖపట్నం ఆ) పెరల్ ఇ) మచిలీపట్నం ఈ) కొత్త పట్నం

**ii) ఏ సందర్భంగా భారత ప్రభుత్వం విశ్వేశ్వరయ్య ఫోటోతో తపాలా బిళ్ళ విడుదల చేసింది?**
అ) శత వర్ధంతి ఆ) శత జయంతి ఇ) దశమ జయంతి ఈ) దశమ వర్ధంతి

**iii) భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం ఏది?**
అ) పద్మశ్రీ ఆ) భారతరత్న ఇ) శౌర్యచక్ర ఈ) పద్మభూషణ్

**iv) సుక్కూరు ఏ రాష్ట్రంలో ఉంది?**
అ) ఆంధ్రప్రదేశ్ ఆ) సింధు ఇ) తమిళనాడు ఈ) కర్ణాటక

**v) విశ్వేశ్వరయ్య దివానుగా ఎక్కడ పనిచేశారు?**
అ) మైసూరు ఆ) హైదరాబాదు ఇ) సంగారెడ్డి ఈ) గద్వాల

## విభాగము- 'బి' (Section-B)

**2. క్రింద విషయాన్ని వివరిస్తూ మిత్రుడుకి లేఖ వ్రాయండి. 1×5=5**

విశాఖ జిల్లా అనకాపల్లికి చెందిన శ్రీకర్ ఢిల్లీలో ఉన్న తన మిత్రుడు అభినవ్‌కు వారి పాఠశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవం ఎట్లా జరుపుకున్నారో వివరిస్తున్నట్లుగా లేఖ వ్రాయుము.

లేదా **(OR)**

అవయవదానం ఆవశ్యకతలను వివరిస్తూ పత్రికాసంపాదకునికి లేఖ వ్రాయండి.

**3. క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి. 1×7=7**

| | | | |
|---|---|---|---|
| i) | పర్యావరణ పరిరక్షణ | ii) | విద్యార్థులు క్రమశిక్షణ |
| iii) | స్వచ్ఛ భారత్ | iv) | భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు |

## విభాగము- 'సి' (Section-C)

4. **సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి.** **4×1=4**

i) **బహుళము అనగానేమి?**

అ) సంధి నిత్యముగా జరుగుట ఆ) సంధి వికల్పముగా జరుగుట

ఇ) సంధి నిత్యం,వికల్పం,నిషేదం,అన్యవిధములుగా జరుగుట

ఈ) ఇవేవీకాదు

ii) **"త్రికములు అనగా.....**

అ) ఈ,ఊ,ఋ లు ఆ) ఏ,ఓ,అర్ లు

ఇ) ఆ,ఈ,ఏ లు ఈ) ఇ,ఉ,ఈ లు

iii) **రుగాగమ సంధికి ఉదాహరణ**

అ) గోపురాలు ఆ) జవరాలు ఇ) పావురాలు ఈ) శిఖరాలు

iv) **ద్విరుక్తటకార సంధికి ఉదాహరణ**

అ) నట్టిల్లు ఆ) పుట్టిల్లు ఇ) చిట్టిచర ఈ) కట్టమీద

v) **తత్సమ శబ్దాలు అనగానేమి?**

అ) సంస్కృత శబ్దాలు ఆ) అచ్చతెలుగు శబ్దాలు

ఇ) సంస్కృతం నుండి తెచ్చుకొని కొన్ని మార్పులుచేసినవి ఈ) ఇవేవీకాదు

5. **ఛందస్సుకు చెందిన క్రింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి వ్రాయండి.** **4×1=4**

**స్ఫురతర కీర్తిమంతు లగుపుత్రులఁగాంచినఁగాక మూఢ ము**

i) **పై పద్యపాదం ఏ వృత్తానికి చెందినది?**

అ) మత్తేభం ఆ) శార్దూలం ఇ) చంపక మాల ఈ) ఉత్పలమాల

ii) **పై పద్యపాదంలో గల గణాలు ఏవి?**

అ) భ, ర, న, భ, భ, ర, వ ఆ) న, జ, భ, జ, జ, జ, ర

ఇ) మ, స, జ, స, త, త, గ ఈ) స, భ, ర, న, మ, య,వ

iii) **పై పద్యపాదంలో యతి మైత్రి ఎన్నో అక్షరం?**

అ) 14వ అక్షరం ఆ) 13వ అక్షరం ఇ) 11వ అక్షరం ఈ) 10వ అక్షరం

iv) **పై పద్యపాదంలోని అక్షరాలెన్ని?**

అ) 19 అక్షరాలు ఆ) 21 అక్షరాలు ఇ) 18 అక్షరాలు ఈ) 20 అక్షరాలు

www.Padasalai.Net

**v)** **పై పాదంలో మూడక్షరాల గణాలు ఎన్ని**

అ) 5 ఆ) 6 ఇ) 8 ఈ) 7

**6.** **క్రింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి వ్రాయండి.** **2×1=2**

**i)** **పద్మము నాభియందు కలవాడు - సమాస పదం ఏది?**

అ) పద్మనాభి ఆ) పద్మనాభం ఇ) పద్మం,నాభం ఈ) పద్మనాభుడు

**ii)** **రేయీపగలు - ఏ సమాసం**

అ) బహువ్రీహి ఆ) రూపకం ఇ) ద్విగు సమాసం ఈ) ద్వంద్వ సమాసం

**iii)** **నాలుగు కాళ్ళు - ఏ సమాసం**

అ) బహువ్రీహి ఆ) రూపకం ఇ) ద్విగు సమాసం ఈ) ద్వంద్వ సమాసం

**7.** **క్రింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి వ్రాయండి.** **2×1=2**

**i)** **ఉపమాలంకారంలోని అంగములు ఏవి?**

అ) ఉపమానం ఆ) ఉపమేయం

ఇ) సమానధర్మం,ఉపమా వాచకం ఈ) పై వన్నీ

**ii)** **మా అక్క తాటిచెట్టంత పొడవు వుంది........ ఇందు గల అలంకారం?**

అ) క్రమాలంకారం ఆ) అర్థాంతరన్యాసాలంకారం

ఇ) అతిశయోక్తి అలంకారం ఈ) ఉపమాలంకారం

**iii))** **శత్రువులను,మిత్రులను,విపత్తులను**
**జయింపుము,రంజిపుము,భంజింపుము. -దీనిలోని అలంకారాన్ని గుర్తించండి.**

అ) క్రమాలంకారం ఆ) అర్థాంతరన్యాసాలంకారం

ఇ) అతిశయోక్తి అలంకారం ఈ) ఉపమాలంకారం

**8.** **క్రింది జాతీయాలలో రెండింటికి అర్థములు రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి.** **2×2=4**

అ) వీనుల విందు

ఆ) కొరివితో తల గోకుకొను

ఇ) శ్రీరామరక్ష

ఈ) ఆబాలగోపాలం

**9.** **క్రింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు వ్రాయండి.** **2×1=2**

**i)** పెనం మీద నుండి పొయ్యి మీద పడడం

**ii)** తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు

**iii)** పొరుగింటి పుల్లకూర రుచి

**iv)** మింగమెతుకు లేదు మీసాలకు సంపెంగనూనె.

10. **క్రింది పదాలకు సరైన పర్యాయ పదాలు రెండు ఎన్నుకొని వ్రాయుము.** **2×1=2**

www.Padasalai.Net

**i)** కృషి

అ) వ్యవసాయం,పని ఆ) సేద్యము,సాగు

ఇ) వ్యవసాయము,సేద్యము ఈ) శ్రమ, సాంద్రత

**ii)** **పురము**

అ) నగరము,పట్టణము ఆ) నగరం,సగరం ఇ) ఊరు,పేరు ఈ) పట్టణం,బాట

**iii)** **స్త్రీ**

అ) ఇంతి,కుంతి ఆ) ఇంతి,పడతి ఇ) ఉవిద,పదవి ఉ) శ్రీలు,ఇంతి

## విభాగము- 'డి' (Section-D)

11. **క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి.** **1×2=2**

**i)** "ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మననేస్తాలు"- అనే వాక్యంతో మీరు ఏకీభవిస్తారా?ఎందుకు?

ii) మహిళావరణం రచయిత్రులు ఏఏ రంగాలకు చెందిన స్త్రీల వివరాలుసేకరించాలనుకున్నారు.

**12.** **క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి.** **1×4=4**

**i)** 'అర్థనాశం,మనస్తాపం,గృహమందలి దుశ్చరితం,వంచన,పరాభవం' - ఈ పదాల గురించి మీరే రకంగా అర్థం చేసుకున్నారో రాయండి.

ii) "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని వివరిస్తూ రాయండి.

**13.** **క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.** **2×3=6**

i) బుద్ధిమంతుడు సత్వరముగ ధర్మము సమాచరించవలెను.

ii) సామ్యాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు.

iii) "అయితే యీ రూపాయిని గుణించి అణాలు చెయ్యి.

iv) "అదృష్టవంతునికి కన్నీటితో అభిషేకం జరుగుతున్నప్పుడు!"

14. **క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థము రాయండి.** **1×6=6**

**i)** మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నిన్నుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నాతల్లిగాఁ దోడుగా
దోసిళ్ళన్ నడిపింతు, నీ కనులయందున్ దాల్మి సారింపుమీ !

ii) పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనజేసి, యన్నమున్
పెట్టు వివేక మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ దరి గొండనృసింహ ! దయాపయోనిధీ !

15. **క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** **1x4=4**

i) హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు?

Kindly Send me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.Com

**ii)** కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్ని శపించాలనుకున్నాడు కదా ! 'కోపం -మనిషి విచక్షణను నశింపజేస్తుంది.' అనే అంశం గురించి వ్రాయండి.

**16.** **క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వాక్యాలు వ్రాయండి.** **2×3=6**

**i)** బలిమందిరంబు వాకిలియొ యనగన్.

**ii)** అన్నీ అసాధారణ పర్వదినాలే.

**iii)** సత్కార్యమ్ములన్ జేయగా అనువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా!

**iv** నీ యాయు స్సూత్రము లేవ త్రుంచుకొనెదో?యౌద్ధత్యమోర్వన్ జుమీ!

**17.** **క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానం వ్రాయండి** **2×5=10**

**i)** **దశరథుడు చేసిన పుత్రకామేష్టి యజ్ఞఫలితమేమిటి?**

**ii)** **రావణుడు మరీచుని సాయంతో సీతాదేవిని అపహరించిన వృత్తాంతాన్ని వివరించండి.**

**iii)** **రామ సుగ్రీవుల మైత్రిని గురించి వ్రాయండి.**

**iv)** **రామరావణ యుద్ధాన్ని వివరించండి.**

****

www.Padasalai.Net